విశాలాంధ్ర అనంతపురం
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 23, డిసెంబర్ 2022

విద్యార్థులకు రక్త పరీక్షలు

విశాలాంధ్ర -ఉరవకొండ : పట్టణంలోని ఎస్కే ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా ఆరోగ్య కార్యకర్తలు విద్యార్థులకు రక్త పరీక్షలు నిర్వహించారు పాఠశాలలోని సుమారు 500 మంది విద్యార్థులకు వారి బరువు ఎత్తు రక్తంలోని హెచ్ బి పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు ఆరోగ్యం పట్ల తీసుకోవాల్సిన జాగ్రత్తలను విద్యార్థులకు వివరించారు. కార్యక్రమంలో ఆరోగ్య కార్యకర్తలు నిమ్మల వెంకటేష్ అర్చన హెచ్ఎం యు వీరన్న తదితరులు పాల్గొన్నారు.

జనసేన క్యాలెండర్ ఆవిష్కరణ

విశాలాంధ్ర-కొత్తచెరువు: 2023 జనసేన పార్టీ క్యాలెండర్ను కొత్తచెరువు లోని పార్టీ కార్యాలయంలో కన్వీనర్ పూల శివప్రసాద్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు ఈ క్యాలెండర్లో పవన్ కళ్యాణ్ ఆశయ సిద్ధాంతాలను ముద్రించామని వీటిని ప్రజలకు పంపిణీ చేస్తామన్నారు. వెంకటేశు సూర్యనారాయణ శ్రీనివాసులు సల్లప్ప నరేంద్ర రాజా చంద్ర పాల్గొన్నారు

ఎలక్ట్రికల్ వ్యవసాయ రంగంలో ప్రధాన పాత్ర

విశాలాంధ్ర-జెఎన్‌టియుఏ: ఎలక్ట్రికల్ వ్యవసాయ రంగంలో ప్రధాన పాత్ర పోషిస్తూ ఉందని ఉపకులపతి ఆచార్య జింక రంగా జనార్ధన్ పేర్కొన్నారు. గురువారం ఇంజనీరింగ్ కలశాలలో పవర్ ఎలక్ట్రానిక్స్ లో వ్యవసాయ రంగంలో ఉన్న ఆవిష్కరణలు పై అవగాహన సదస్సు నిర్వహించారు. స్పీకర్ బ్రిజ్ యన్ సింగ్ , ఐ ఈ ఈ ఈ స్టూడెంట్ చాప్టర్ ప్రెసిడెంట్ శివా రెడ్డి , ఎస్.కె యూని వర్సిటీ అటల్ ఇంక్యూబేషన్ సెంటర్ సీఈఓ. శివ కిరణ్ , కళాశాల వైస్ ప్రిన్సిపాల్ ఆచార్య ఆర్. భవాని , కోఆర్డినేటర్లు ఆచార్య వి. శంకర్ , డా" కె. జితేంద్ర గౌడ్ , ఆచార్య విశాలి , విద్యార్థులు పాల్గొన్నారు.

మెరుగైన వైద్య చికిత్స అందిస్తున్నారా ?

విశాలాంధ్ర-రాప్తాడు: క్షేత్రస్థాయిలో అనారోగ్యానికి గురైన వారికి మెరుగైన చికిత్స అందిస్తున్నారా అని ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రతినిధులు ఆరా తీశారు. రాప్తాడు గ్రామంలో గురువారం పర్యటించి పలు ఇళ్లను సందర్శించారు. మాతా, శిశు వివరాలను చూసి వ్యాధి నిరోధక టీకాలు తప్పకుండా వేయించాలన్నారు. గ్రామంలోని తల్లుల ఇంటిదగ్గర వెళ్లి ఏఏ ఇంజెక్షన్ వేశారు. పుట్టిన వెంటనే బీసీజీ హెపటైటిస్-బి, 6 ,10,14, వారాల్లో సూదులు, 10నెలలు, 18 నెలలు ఇంజెక్షన్ లు తప్పకుండా వేయించారా అని తల్లులని అడిగారు. కార్యక్రమంలో ఆశా కార్యకర్తలు గాయత్రి అరుణ ఉన్నారు.

మూతపడిన ప్రైవేట్ పాఠశాల

విశాలాంధ్ర-అర్బన్అనంతపురం: ఆర్థిక ఇబ్బందులు, కరోనా నేపథ్యంలో నష్టాలు చవిచూసిన అనంతపురం రూరల్ మండలం ఉప్పరపల్లి లోని శ్రీవిద్య ఇంగ్లీష్ మీడియం ప్రైవేట్ పాఠశాల మూతపడింది. పాఠశాల కరెస్పాండెంట్ ధనుంజయరెడ్డి మంగళవారం ఈ మేరకు ప్రకటన చేశారు. 2022 - 23 విద్యా సంవత్సరానికి పాఠశాల నిర్వహించలేకపోతున్నామని తల్లిదండ్రులు విద్యార్థులు అర్థం చేసుకుని సహకరించాలని కోరారు ప్రభుత్వం చే ఆర్.సి.5085 /ఏ3/2017 లో గుర్తింపు పొందినట్లుగా కరస్పాండెంట్ తెలిపారు. తమ పాఠశాలలో చదివే విద్యార్థులు నష్టపోకుండా వేరే పాఠశాలకు సర్దుబాటు చేసినట్లు చెప్పారు.

చిన్నారులకు కంటి రెటీనా పరీక్షలు

విశాలాంధ్ర-అనంతపురం వైద్యం : ప్రభుత్వ సర్వజన ఆసుపత్రి త్వరిత చికిత్స కేంద్రము లో గురువారం రాష్ట్రీయ బాల స్వస్థ ఆరోగ్య కార్యక్రమంలో భాగంగా కార్యక్రమ జిల్లా పర్యవేక్షణ అధికారి డాక్టర్ నారాయణస్వామి ఆధ్వర్యంలో గౌతమి ఐ ఇన్స్టిట్యూట్ రాజమండ్రి ట్రస్ట్ వారి సహకారంతో బరువు తక్కువగా పుట్టిన, నెలలు నిండక పుట్టిన పిల్లలు, మరియు గుండె లోపం, రక్తహీనత ఇతర వ్యాధులతో బాధపడుతున్న పిల్లలను సమీకరించి వారికి కంటి రెటీనా పరీక్షలను 'రెడ్ కామ్' అనే పరికరంతో స్క్రీన్ నిర్వహించారు. చిన్న పిల్లల వైద్య నిపుణురాలు డా. శ్రీవిద్య, కంటి పరీక్షా నిపుణురాలు జ్ఞాన ప్రసన్న, మేనేజర్ రజిత, స్టాఫ్ నర్స్ సుష్మా, దివ్య, పాల్గొన్నారు.

టీబీ వ్యాధిగ్రస్తుల దత్తత

విశాలాంధ్ర బొమ్మనహాళ్: మండలంలోనికురువల్లి గ్రామంలో భారత రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రవేశ పెట్టిన ప్రధాన మంత్రి టిబి ముక్త భారత్ అభియాన్ పథకంలో భాగంగా ఎవరైనా దాతలు, స్వచ్ఛంద సంస్థలు క్షయ వ్యాధి గ్రస్తులని ఆరు నెలలు దత్తత తీసుకొని వారికి పౌష్టికాహారం అందించేందుకు గురువారం ప్రధానమంత్రి ముక్తాభారత అభియాన్ పథకం ప్రారంభించారు అందులో భాగంగా టిబి యూనిట్ లో డాక్టర్ శ్రీలక్ష్మి ఆధ్వర్యంలో పసలూరు కాంతమ్మ సహకారంతో ముగ్గురు క్షయ గ్రస్తులను ఆరునెలల పాటు దత్తత తీసుకోవడం జరిగింది. శ్రీలక్ష్మి, సూపర్వైజర్లు యుగంధర్ శ్రీనివాసులు, శారదమ్మ, ఎం ఎల్ హెచ్ పి రాధ,నాగేంద్ర,శ్రీకాంత్, వన్నూరమ్మ పాల్గొన్నారు

నేమకల్లులో పిచ్చికుక్క స్వైర విహారం

విశాలాంధ్ర-బొమ్మనహాళ్: మండలంలోని నేమకల్లో గ్రామంలో 20 మందికి పైగా పిచ్చికుక్క స్వైర విహారం చేసిన సంఘటన గురువారం చోటుచేసుకుంది గ్రామస్తులు తెలిపిన వివరాల మేరకు గ్రామానికి చెందిన హనుమంతు, మల్లెగౌడ గొల్ల చిన్నా అనుమంతు పింజారి రంజానమ్మ కురువ షేకప్ప మల్లేశప్ప గారి అనుమంతు మరో 15 మందిపై పిచ్చికుక్క దాడిలో గాయపడిన బాధితులు బొమ్మనహాల్ ప్రాథమిక వైద్యశాలలో చికిత్స అందించగా మెరుగైన చికిత్స కోసం బళ్లారి విమ్స్ కు తరలించారు.

ప్రజా సమస్యలు పరిష్కరించాలి

విశాలాంధ్ర-విడపనకల్లు: మండలంలో మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో మండల ఎంపీపీ కరణం పుష్పావతి అధ్యక్షతన, ఎంపీడీవో శ్రీనివాసులు ఆధ్వర్యంలో సర్వసభ్య సమావేశం నిర్వహించడం జరిగింది.ఈ సమావేశంలో వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు పాల్గొని వారి గ్రామాలకు సంబంధించిన ప్రధాన సమస్యలను,ఎంపీపీ, జెడ్పీటీసీ,ఎంపీడీవో మరియు ఎమ్మార్వో దృష్టికి తీసుకురావడం జరిగింది.ఈ సందర్భంగా ఎంపీపీ,జడ్పిటిసి మాట్లాడుతూ ప్రజా ప్రతినిధులు తీసుకువచ్చిన సమస్యలను వెంటనే పరిష్కరిం చాలని తెలిపారు. జడ్పిటిసి హనుమంతు,ఎమ్మార్వో బ్రహ్మయ్య,సొసైటీ చైర్మన్ శ్రీరాములు,వివిధ గ్రామాల ఎంపీటీసీలు, సర్పంచులు, పాల్గొన్నారు.

విద్యార్థులకు బహుమతులు ప్రధానం

విశాలాంధ్ర-గుంతకల్లు : జాతీయ గణిత దినోత్సవం సందర్భంగా ఇన్నర్ విల్ క్లబ్ ఆధ్వర్యంలో గురువారం జి-కొట్టాల గ్రామంలో సరస్వతి విద్యా మందిర్ పాఠశాలలో క్రీడలలో పాల్గొన్న 250 మంది విద్యార్థులకు ఇన్నర్ విల్ క్లబ్ ప్రెసిడెంట్ త్రిష్లా బన్సాలి బహుమతులు ప్రధానం చేశారు.నేటి బాలలు రేపటి భవిష్యత్తులో బావి నిర్మాతలుగా ఎదగాలని త్రిష్లా బన్సాలి విద్యార్థులను కోరారు, ఇన్నర్ విల్ క్లబ్ సభ్యులు శీలా,మూర్తి, అనురాధ గుప్తా, విజయ, ఇన్నర్ విల్ క్లబ్ సెక్రటరీ మనోప్రియా, ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణం

విశాలాంధ్ర విడపనకల్లు మండల పరిధిలోని పాల్తూరు గ్రామం గురువారం ఉరవకొండ నియోజవర్గం ఇన్చార్జి మాజీ ఎమ్మెల్యే వై విశ్వేశ్వర్ రెడ్డి అదేశాల మేరకు ఎంపీటీసీ డి .వెంకటేష్ సర్పంచ్ బ్యాలారాణీ రాజశేఖర్ ఆధ్వర్యంలో దాసరి కాలనీ నందు సిసి రోడ్డు నిర్మాణ పనులు చేపట్టారు. ఐదులక్షల రూపాయలు ఖర్చు పనులు చేస్తూనమని ఎంపిటిసి వేంకటేషులు. తెలిపారు . డిష్ వేంకటేష్ షణ్ముఖ గౌడ్ సచివాలయం ఇంజనీరింగ్ అసిస్టెంట్ హరి నాయక్ పాల్గొన్నారు.

కళాశాల సమయానికి బస్సులు ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర-కళ్యాణదుర్గం టౌన్: విద్యార్థిని విద్యార్థులు బస్సుల కోసం నానా అవస్థలు పడుతున్నారని డిఎం గారు స్పందించి సమయానికి బస్సులు నడపాలని ఏఐఎస్ఎఫ్ నాయకులు పేర్కొన్నారు. గురువారం విద్యార్థులతో కలిసి ఆర్టీసీ డిపో ముందు ధర్నా కార్యక్రమం నిర్వహించితఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు హనుమంతరాయుడు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల నుంచి వచ్చి కళ్యాణదుర్గం పట్టణంలో చదువుతున్న విద్యార్థులకు సరైన సమయానికి బస్సులు లేక చాలా ఇబ్బంది పడుతున్నారు. కళాశాలసమయానికి బస్సులు నడపాలని కళ్యాణదుర్గం డిపో ముందు ఏఐఎస్ఎఫ్, ఆధ్వర్యంలో ధర్నా చేయడం జరిగింది. అదేవిధంగా నేమకల్లు, బొమ్మనహాల్, ఉంతకల్, క్రాస్, దేవగిరి క్రాస్, ఉద్దేహాళ్, రంగాపురం, ఉప్రాహల్ ,ఎల్బీనగర్, గోనెహాళ్ ,గనిగేర, ఎర్రగుంట, కనేకల్, క్రాస్ పుల్లంపల్లి ,పూలచర్ల క్రాస్, గోపులాపురం ,నాగిరెడ్డిపల్లి, వేపురాళ్ల ,గుండ్లపల్లి క్రాస్ ,ఇలా గ్రామీణ ప్రాంతాల నుంచి కళ్యాణదుర్గం వచ్చే విద్యార్థులు 150 మంది విద్యార్థులు వస్తున్నారు. కళాశాల సమయానికి బడి బస్సు లేక అక్కడి నుంచి వచ్చే విద్యార్థులు చాలా ఇబ్బంది పడుతున్నారు. ఏఐఎస్ఎఫ్ తాలూకా ఉపాధ్యక్షుడు నవీన్ కుమార్, అక్షిత్ ,క్రాంతి, కంబదూరు మండలం అధ్యక్ష కార్యదర్శులు సాయికుమార్, నితీష్, నాయకులు సుధాకర్, చిన్న, చంద్రశేఖర్, తదితర విద్యార్థులు పాల్గొన్నారు.

ఎద్దుల పోటీలు సాంప్రదాయానికి ప్రతీక

విశాలాంధ్ర-గుంతకల్లు : ఎద్దుల పోటీలు మన సంస్కృతీ, సంప్రదాయాలకు ప్రతీకలని అనంతపురం జిల్లా ఎంపి తలారి రంగయ్య పేర్కొన్నారు. గురువారం మండలంలోని గుంతకల్లు మార్కెట్ యార్డ్ లో మాజీ ఎమ్మెల్యే గాదిలింగప్ప 19వ వర్ధంతి సందర్భంగా ఆయన కుమారుడు వైయస్సార్సీపి జిల్లా కార్యదర్శి గాదిలింగేశ్వర బాబు ఆధ్వర్యంలో ఎద్దుల రాతిదూలం లాగుడు పోటీలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులు ఎంపీ తలారి రంగయ్య, ఎమ్మెల్సీ శివరాం రెడ్డి, జిల్లా అధ్యక్షులు పైలా నరసింహాయ్య,జడ్పీ చైర్మన్ బోయ గిరిజమ్మ ,గుంతకల్లు ఎమ్మెల్యే వై .వెంకటరామిరెడ్డి,ఏడిసీసీ బ్యాంకు మాజీ చైర్మన్ పామిడి వీరా,కల్యాణ దుర్గం తిప్పేస్వామి,సుధాకర్ రెడ్డి, మాజీ ఎమ్మెల్యే మధుసూదన్ గుప్తా పాల్గొన్నారు. అనంతరం ఎంపీ తలారి రంగయ్య, గుంతకల్ ఎమ్మెల్యే వై.వెంకట్రామిరెడ్డి, గాదిలింగేశ్వర బాబు గాదిలింగప్ప చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. పెద్ద ఎత్తున గాదిలింగప్ప అభిమానులు, వైసిపి నాయకులు ,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ప్రజా సమస్యలపై పోరాటం చేస్తే దాడులా?

విశాలాంధ్ర-రాయదుర్గం: ప్రజా సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తూ దాడులు అమానుషం అంటూ పట్టణంలోని వినాయక కూడలి వద్దా సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యుడు ఎం నాగర్జున నిరసన కార్యక్రమం చేశారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆత్మకూరు మండల సిపిఐ కార్యదర్శి నీళ్ల పాల రామకృష్ణ పై దాడిచేసిన వైసీపీ కార్యకర్త గోపాల్ రెడ్డిని వెంటనేఅరెస్ట్ చేయాలని సిపిఐ నాయకులు డిమాండ్ చేశారు. దాడిని ఖండిస్తూ జిల్లా పార్టీ పిలుపుమేరకు ధర్నాకు పిలుపునిస్తే.పోలీసు యంత్రాంగం అత్యుఉత్సాహంతో ముందస్తుగా. అరెస్టులా? అంటూ ఆవేదన వ్యక్తం చేశారు అనంతపురం జిల్లా సిపిఐ కార్యదర్శి జాఫర్ సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి నారాయణస్వామి, నగర కార్యదర్శి శ్రీ రాము లు, సిపిఐ నగర సహాయ కార్యదర్శి అలిపిర, రమణ జిల్లా నాయకులు ముఖ్యమైన నాయకులందరినీ అక్రమ అరెస్టు, చేయడాన్ని తీవ్రంగా సిపిఐ పార్టీ నాయకులు వ్యతిరేకించారు అదేవిధంగా

ఆత్మకూరుమండల కార్యదర్శి సనప నీళ్ల పాల రామకృష్ణ,సిపిఐ , మండల సహాయ,కార్యదర్శ బండారు శివ ఉదయంఆరు గంటల సమయం అక్రమ అరెస్టు చేయడం చాలా దారుణం అన్నారు . జిల్లా కార్యవర్గ సభ్యులు నాగార్జున వీ గురు స్వామి ఎం తిప్పే స్వామి.ఎన్ నరసింహులు. ప్రశాంత్ రెడ్డి. దుర్గన్న. అంజి. తాళ్ల కేరి లక్ష్మిరెడ్డి రామాంజి హనుమంతు. తదితరులు పాల్గొన్నారు

సీపీఐ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించండి

విశాలాంధ్ర-ఉరవకొండ: సీపీఐ 98వ ఆవిర్భావ దినోత్సవాన్ని ఈనెల 26వ తేదీన అన్ని మండల కేంద్రాలలో కూడా ఘనంగా నిర్వహించాలని సిపిఐ పార్టీ ఉరవకొండ తాలూకా కార్యదర్శి జే.మల్లికార్జున పిలుపునిచ్చారు. గురువారం స్థానిక సిపిఐ పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ నాయకులతో కలిసి ఆయన విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రాల్లో సిపిఐ పార్టీ జెండాను ఆవిష్కరించాలని అలాగే 97 సంవత్సరాల కాలంలో సిపిఐ పార్టీ సాధించిన విజయాలు, కార్మిక, కర్షక, ఉద్యోగ, రైతు కూలీల కోసం సిపిఐ పార్టీ నిర్వహించిన పోరాటాలపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. ప్రస్తుతం కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. తాలూకా సహాయ కార్యదర్శి వన్నూరు సాహెబ్, వజ్రకరూరు మండల కార్యదర్శి సుల్తాన్, పార్టీ నాయకులు గణప మల్లికార్జున, షేక్ రజాక్, మహిళా సమైక్య నాయకులు, వన్నూరమ్మ, నూర్జహాన్ తదితరులు పాల్గొన్నారు

సిద్ధార్థ నగర్ కాలనీ బాధితులకు న్యాయం చేయండి

194 కుటుంబాలు కట్టుబట్టలతో రాత్రికి రాత్రి ఎక్కడికి వెళ్లాలి ?

బాధితులకు సీపీఐ అండ

విశాలాంధ్ర-గుంతకల్లు : 25 సంవత్సరాలుగా సిద్ధార్థ నగర్ లో ఇల్లు కట్టుకొని నివసిస్తున్న 194 కుటుంబాలను వెళ్లిపోండని కోర్టు ఆదేశాల మేరకు గుంతకల్లు తాహసిల్దార్ బి.రాము,ఎస్సై గోపాలుడు ప్రజలను హెచ్చరిక చేశారు. ఈ విషయంపై కళ్ళ ముందే పేదల ఇళ్లను కూల్చేందుకు సన్నాహాలు జరగడంతో బాధితులు బోరుణ విలపించారు. సిపిఐ నేతలు తొలగింపును అడ్డుకునేందుకు గురువారం వార్డులో సందర్శించి బాధితుల సమస్యలు తెలుసుకొని కాలనీలో నిరసన చేపట్టారు.కొంతమంది నిరుపేదల ఇళ్లపై పోలీసుల సహకారంతో విరుచుకుపడేందుకు గత కొంతకాలంగా సిద్ధార్థ నగర్ లో మరమ్మత్తులు నిర్వహిస్తున్నారు.తమకు న్యాయం చేయాలని బాధితులు కోరుతున్నారు. ఇదే విషయంపై ఎన్నోసార్లు అధికారులకు న్యాయం చేయమని అడుగుతున్న పట్టించుకోవడంలేదని ఒక్కసారిగా కూల్చివేస్తామని రావడంతో కంట కన్నీళ్లు పెట్టుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని బాధితులు ఆవేదనను వినిపించారు.బాధిత పేదలకు ఎక్కడ కష్టం వచ్చినా సిపిఐ రాష్ట్ర కార్యదర్శి కె.రామకృష్ణ ,సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డి.జగదీష్ ,సిపిఐ పార్టీ అండ ఉంటుందని సీపీఐ నియోజికవర్గం కార్యదర్శి వీరభద్రస్వామి బాధితులకు తెలిపారు. జెసిబిలను ఏర్పాటు చేసి ఇళ్లను నేలమట్టం చేస్తామని కొంతమంది బెదిరిస్తున్నారని బోరుణ విలపించిన బాధితులు.. తమకు కొంతకాలం సమయం ఇవ్వాలని పిల్లలు, పెద్దలను తీసుకొని ఎక్కడికి వెళ్లాలని ప్రశ్నించారు.తమకు ప్రత్యామ్నాయ ఇల్లు చూపించి తొలగించండని ప్రాదయపడ్డారు. 25 సంవత్సరాలుగా ఇక్కడే కాపురం ఉంటున్నామని ఇల్లు క్షణాల్లో నేలమట్టం చేసేందుకు ప్రయత్నించడం బాధాకరమన్నారు. పేదలకు ప్రత్యామ్నాయ స్థలాలు ఇల్లు చూపకుండా పడగొడతారా అంటూ ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికార పార్టీ నేతలు ఒక్కరు ఈ ప్రాంతంలో కనిపించలేదని ఓట్లు అప్పుడు వచ్చి మాటలు చెప్పి ఇప్పుడు కష్టాల్లో కనిపించలేదా అని బాధితులు ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 194 ఇల్లులను ధ్వంసం చేసేందుకు సన్నాహాలు చేస్తున్నారని బాధితులు ఆవేదన వ్యక్తం చేశారు. నిరుపేదల ఇళ్లను అక్రమంగా తొలగించడాన్ని నిరసిస్తూ సిపిఐ బాధితులతో కలిసి ఉద్యమిస్తుందని ఆ కాలనీలో ఏ ఒక్క జెసిబి ఇళ్లను తొలగించకుండా అడ్డుకునేందుకు సిద్ధంగా ఉన్నామని తెలిపారు. పేదల ఇళ్లను తొలగించే నిర్ణయం మానుకోవాలని పేర్కొన్నారు.

జగన్ పాలనలో దోపిడీ

విశాలాంధ్ర-రాయదుర్గం రూరల్: ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి మూడేళ్ల పాలనలో పాలనలో అన్ని వర్గాల ప్రజలు తీవ్రమైన అన్యాయాన్ని గురవుతున్న నేపథ్యంలో టీడీపీ పార్టీ వినూత్నంగా ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమానికి శ్రీకారం చుట్టినట్లు మాజీ మంత్రి కాల్వ శ్రీనివాసులు దర్శించారని విమర్శించారు.పట్టణం లోని ఒకటో వార్డు పార్వతి నగర్ నందు ఇదేమి కర్మ మన రాష్ట్రానికి అనే కార్యక్రమాన్ని ప్రారంభించారు .అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఒకటవ తేదీ రాగానే ప్రజల వణుకు పుట్టే పరిస్థితి నెలకొందని నెలాఖరు రాగానే వృద్ధులకు ఏదో ఒక సాకుతో ప్రభుత్వ లబ్ధిదారులకు పింఛన్లు ఎగ్గొట్టే పరిస్థితి నెలకొందన్నారు. టిడిపి కార్యకర్తలు నాయకులు పాల్గొన్నారు

వీరేంద్రను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

విశాలాంధ్ర-విడపనకల్లు: వైసీపీ నాయకులు సుంకన్న కుమారుడు వీరేంద్ర కుమార్ ను గురువారం మాజీ ఎమ్మెల్యే వై. విశ్వేశ్వరరెడ్డి పరామర్శించారు. బుధవారం నాడు విడపనకల్లు సమీపంలో బైక్ స్కిడ్ కావడం తో వీరేంద్ర తలకు తీవ్రంగా గాయం అయ్యింది. దింతో అనంతపురం సవేరా ఆసుపత్రిలో చికిత్స చేయిస్తున్నారు. విషయం తెలుసుకున్న విశ్వేశ్వరరెడ్డి ఆసుపత్రికి వెళ్లి వారిని పరామర్శించారు. మెరుగైన చికిత్స అందించాలని వైద్యులకు సూచించారు. మాజీ ఎమ్మెల్యే వెంట సిపి వీరన్న, సుంకన్న తదితరులు ఉన్నారు.

రామానుజన్ అడుగుజాడల్లో నడవాలి

విశాలాంధ్ర-తాడిపత్రి: ప్రతి విద్యార్థి శ్రీనివాస రామానుజన్ అడుగుజాడల్లో నడిచి దేశ ప్రతిష్టను పెంపొందించాలని తాసిల్దార్ ముని వేలు నాగరాజు కరస్పాండెంట్ నాగ పీరయ్య విద్యార్థు లకు సూచించారు. స్థానిక విజయనగర్ కాలనీలోని పద్మ వాణి హైస్కూల్లో గురువారము ఘనంగా గణిత దినోత్సవం నిర్వహించారు. ఈ కార్య క్రమానికి ముఖ్య అతిథులుగా తాసిల్దార్ ముని వేలు ఎంఈఓ నాగరాజు పాల్గొన్నారు. మొదటగా రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించి విద్యార్థులు చేసిన గణిత నమూనాలను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయురాలు అలీమా ప్రిన్సిపల్ జయచంద్రారెడ్డి మహబూబ్ బాషా విద్యార్థులు పాల్గొన్నారు.

శెట్టూరు: శ్రీనివాస రామానుజన్ జయంతి పురస్కరించుకుని జిల్లా పరిషత్ ఉన్నత, కేజీబీవీ పాఠశాలలో గురువారం పాఠశాల కేజీబీవీ ఎస్ఓ లలితమ్మ గణిత ఉపాధ్యాయులు కళ్యాణి దివాకర్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఏర్పాటు చేసిన సమావేశంలో వక్తలు మాట్లాడుతూ పేదరికంలో జన్మించినప్పటికీ రామానుజన్ గొప్పగణిత శాస్త్రవేత్తగా ఎదగారని విద్యార్థులకు కూడా ఆ విధమైన ఇష్టాన్ని పెంచుకొని ఉన్నత శిఖరాలు అదిరోహించాలని తెలియజేశారు. ఉపాధ్యాయులు ఓబులేష్, అశోక్ కుమార్, లాలిస్వామి, భాస్కర్ రెడ్డి, లోకనాథ్, జీవన్ బాబు, రాజగోపాల్, జయశ్రీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు

బొమ్మనహాళ్ శ్రీనివాస రామానుజన్ 135 జయంతి పురస్కరించుకుని బొమ్మనహాళ్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు రవి చక్రవర్తి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్కూల్ కమిటీ చైర్మన్ కురుబ నాగరాజు ఉపాధ్యాయులు అరవింద్ కళ్యాణి శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు

ముదిగుబ్బ: మండల కేంద్రంలోని స్థానిక పీవీఎస్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జన్మదినం సందర్భంగా గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించార. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ పీవీ నాయుడు గారు మాట్లాడుతూ ప్రాచీన కాలం నుండి గణితాన్ని అభివృద్ధి చేయడంలో భారతీయులు చాలా కృషి చేశారని కొనియాడారు. ఈ సందర్భంగా విద్యార్థులు వారి ప్రతిభతో తయారుచేసిన సమూనాలను ప్రదర్శించారు ఈ ప్రదర్శన ఆకట్టుకుంది పాఠశాల చైర్మన్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

యాడికి : యాడికి మండల కేంద్రంలోని విజన్ హై స్కూల్లో గురువారం గణిత దినోత్సవంఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ జయంతి ని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. విజన్ హై స్కూల్ విద్యార్థులకు గణితం నందు క్విజ్ పోటీలను నిర్వహించి గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు.. విజన్ స్కూల్ కరస్పాండెంట్ విజన్ ఉపాధ్యాయ బృందం రాయుడు, అమర్, శేఖర్, కోటి, రాజేశ్వరి, దివ్య,లత విద్యార్థులు పాల్గొన్నారు.

ఉరవకొండ శ్రీనివాస రామానుజన్ 135 జయంతి పురస్కరించుకుని ఉరవకొండ మండలం మోపిడి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గురువారం పాఠశాల ప్రధానోపాధ్యాయులు శేషగిరి ఆధ్వర్యంలో ఘనంగా జాతీయ గణిత దినోత్సవాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్రం కు సంబంధిం చిన గణిత నమూనాలు తో కూడిన ప్రదర్శనలో విద్యార్థులు చేసిన వివిధ రకాల గణిత నమూనాలు వాస్తవ సంఖ్యలు , అంతర కోణాలు, మేజిక్ చార్ట్, వేళ్ళతో త్రికోణమితి నిష్పతి ని కనుగొనుట వంటి నమూనాలు అందరినీ ఆకర్షించాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులను అంద చేశారు, ఈ ముఖ్య అతిథులుగా అమిద్యల ప్రభుత్వ పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు నాగ మంజుల, రాకెట్ల హెచ్ఎం సుంకన్న, కౌకుంట్ల హెచ్ఎం విజయ భారతి, గణిత ఉపాధ్యాయురాలు విజయ, గ్రామ సర్పంచ్ సిద్ధప్ప, పాఠశాల కమిటీ చైర్మన్ సతీష్, ఉప సర్పంచ్ లీలప్ప ఉపాధ్యాయులు చంద్రశేఖర్, మల్లికార్జున, ప్రభాకర్రెడ్డి, సువర్ణ, నాగరత్న, మీన, ప్రభాకర్ లు పాల్గొన్నారు



వికలాంగుల పట్ల ప్రేమ అభిమానం కలిగి ఉండాలి

విశాలాంధ్ర-ఉరవకొండ: వికలాంగుల పట్ల ప్రేమ అభిమానం కలిగి ఉండాలని విఠల్ రుక్మిణి వృద్ధ ఆశ్రమ నిర్వాహకులు విద్యావేత్త అయిన డి. ఎర్రి స్వామి అన్నారు. గురువారం ఉరవకొండలో అంతర్జాతీయ విభిన్న ప్రతిభావంతుల దినోత్సవాన్ని చైతన్య దివ్యాంగుల సేవా సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. వివిధ గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో పాల్గొన్న వికలాంగులు స్థానిక అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం స్థానిక గవి మఠం వరకు ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన సమావేశాన్న ఉద్దేశించి డి. ఎర్రిస్వామి మాట్లాడుతూ ప్రభుత్వాలు వికలాంగులకు ప్రత్యేక సంక్షేమ పథకాలు కల్పించాలని,వారు ఎదుర్కొంటున్న సమస్యలను గుర్తించి తక్షణమే పరిష్కరించాలని,డాక్టర్లు అందించే వికలాంగుల శాతం సర్టిఫికెట్లులో ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని పేర్కొన్నారు. ప్రత్యేక అవసరాలు కలిగిన విద్యార్థుల అభివృద్ధికి ప్రతి ఒక్కరు కూడా తమ వంతు సహాయ సహకారాలను అందించాలన్నారు. చైతన్య సేవా సంఘం అధ్యక్షులు వడ్డే నాగేంద్ర, ఉపాధ్యక్షులు చోటావలి, కార్యదర్శి వడ్డే శివ రుద్ర, సహాయ కార్యదర్శి మీనుగా మోహన్ బాబు, కోశాధికారి ఆర్కేటి జలాన్, సంఘం సభ్యులు హమీద్ రషీద్, వడ్లవలి, సామాజిక సేవా కార్యకర్త లాలూ ప్రసాద్ వీరితో పట్టు మహిళా సభ్యులు సరోజమ్మ,, పార్వతి, త్రివేణి రేష్మ,సువర్ణ, అనిత పాల్గొన్నారు..

రీ సర్వే సమస్యల పరిష్కారానికి మొబైల్ మేజిస్ట్రేట్ నియామకం

విశాలాంధ్రబ్యూరోఅనంతపురము: వైఎస్ఆర్ జగనన్న శాశ్వత భూ హక్కు - భూ రక్ష పథకము ద్వారా చేపట్టిన రీ సర్వేలో సమస్యల పరిష్కారానికి ప్రతి మండలంలోనూ రీ సర్వే డిప్యూటీ తహసీల్దార్ నేతృత్వంలో మొబైల్ మేజిస్ట్రేట్ లను నియమించామని జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఓ ప్రకటనలో పేర్కొన్నారు. సర్వేలో మార్పులు, చేర్పులు చేసేందుకు తహసీల్దార్ మరియు జేసీ లాగిన్ లలో ఎనేబుల్ అప్షన్ ఇచ్చామని తెలిపారు.శాశ్వత భూ హక్కు పథకంపై గురువారం జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి ఓ ప్రకటన విడుదల చేశారు. జిల్లాలోని 5 నియోజకవర్గాల్లోని మొత్తం 41 గ్రామాల్లో రీ సర్వే విజయవంతంగా పూర్తి చేసి భూ హక్కు పత్రాల పంపిణీ చేపట్టామన్నారు. ఇప్పటివరకూ 60 శాతానికి పైగా హక్కు పత్రాలు పంపిణీ చేశామనన్నారు. త్వరలోనే మిగిలిన వారికి సైతం హక్కు పత్రాల పంపిణీ చేస్తామని, హక్కు పత్రంలో తప్పులు గుర్తిస్తే రీ సర్వే తహసీల్దార్ ను సంప్రదించాలన్నారు. సమస్య కొనసాగినట్టయితే తహసీల్దార్/ఆర్డీవో/కలెక్టరేట్ కార్యాలయాల్లో వినతిపత్రం ఇవ్వాలని కోరారు.

25నజీ ఫంటాస్టిక్ అవార్డ్సతో 2022కి ఘన వీడ్కోలు

విశాలాంధ్రబ్యూరో అనంతపురం: 2022 ఏడాదికి గుడ్ బై పలుకుతున్న వేళ ... మరింత వినోదాన్ని అందించాలనే ఉద్దేశంతో జీఈసీ ఛానెల్ జీ తెలుగు . ప్రతీ ఏడాదిలానే ఈ జీ తెలుగు ఫంటాస్టిక్ అవార్డుల కార్యక్రమాన్ని నిర్వహించిందని ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. డిసెంబర్ 25 , ఆదివారం , సాయంత్రం 6 గంటలకు మొట్ట మొదటిసారిగా ఫంటాస్టిక్ అవార్డులను అందించడం ద్వారా ఈ క్రిస్మస్ రోజున ప్రేక్షకుల్ని ఆకట్టుకోవడానికి జీ తెలుగు సిద్ధంగా ఉందన్నారు.ఆద్యంతం హాస్యభరితంగా వినోదాత్మకంగా నిర్వహించిన ఈ ఫంటాస్టింక్ అవార్డు కార్యక్రమంలో టీవీ సెలబ్రిటీలు కొన్ని ఫన్నీ అవార్డులను పొందేందుకు పోరాడారన్నారు. ఫంటాస్టిక్ అవార్డుల కార్యక్రమాన్ని ఎనర్జిటిక్ యాంకర్లు రవి, సిరి ప్రేక్షకులను తమ జోక్లతో అద్భుతంగా అలరించారన్నారు. పాపులర్ అయినటువంటి జీ తెలుగు జోడిలు పర్ఫార్మెన్స్ . వీటితోపాటు మానస్ విష్ణు ప్రియ వైరల్ పాట జరీ జరీతో వేదికను రాక్ చేయనున్నారన్నారు. మున్నా - హర్షల , గోకుల్- దీప్తి , సిసిర్ - నిసర్గ , పవన్ - పద్మిని , యశ్వంత్ - అంజన, జీ తెలుగు అగ్ర కథానాయికలు - ఆషిక , నిసర్థ , సౌందర్య , పూజ , చైత్ర సుస్మిత యొక్క పర్ఫార్మెన్స్ను అవార్డుల కార్యక్రమం లో అలరిస్తారని చెప్పారు.

మహారాజశ్రీ ధర్మవరం ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జిగారి కోర్టులో ధర్మవరం
O.S 439-2021
Between:
వాది - కాశి మారుతి
V/S
ప్రతివాది - యాడికి బాబు
To,
యాడికి బాబు తండ్రి యాడికి ఖాశీం,
డోర్‌నెంబర్ 6-1793-1, సంజీవరెడ్డి బిల్డింగ్,
లక్ష్మీనగర్, అనంతపురము టౌన్ మరియు మండలం.
పైదావాలో ప్రతివాదికి నోటీసు (సమను)
పై నంబరు గల కేసులో ప్రతివాదికి సమను (నోటీసు) ఉత్తర్వు అయినది. పై తెలిపిన ప్రతివాది పై కోర్టులో 19-01-2023వ తేదిన ఉదయం 10గంటలకు స్వయంగా కాని లేదా వకీలు ద్వారా కాని హాజరై ఏమైన ఆక్షేపణలు ఉన్న యెడల తెలుపుకోవలెను. లేనియెడల కోర్టువారు మీ పరోక్షమున పై దావాను తీర్మానించెదరని తెలుపడమైనది.
వాయిదాతేది : 19-01-2023
(కోర్టువారి ఉత్తర్వుల మేరకు)
ఇట్లు
టి.వెంకటరామిరెడ్డి, యం.ఏ.బి.ఏ.ఎల్.ఎల్.బి
వాదిపరం వకీలు, న్యాయవాది - ధర్మవరం.

విశాలాంధ్ర శ్రీ సత్యసాయి
www.visalaandhra.com
కర్నూలు, శుక్రవారం 23, డిసెంబర్ 2022

టీడీపీ గెలుపే లక్ష్యం

విశాలాంధ్ర-బుక్కపట్నం: వచ్చే ఎన్నికలలో పుట్టపర్తి నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీ గెలుపే లక్ష్యంగా నియోజకవర్గ వ్యాప్తంగా పార్టీ శ్రేణులను బలోపేతం చేసే విధంగా పనిచేస్తానని టిడిపి సీనియర్ నాయకులు

విద్యాసంస్థల అధినేత పెద్దరాసు సుబ్రహ్మణ్యం తెలిపారు. గురువారం ఏర్పాటుచేసిన పాత్రికేయుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ టిడిపి నాయకులు మాట్లాడిన మాటల్లో వాస్తవం లేదని, తెలుగుదేశం పార్టీకి ఎప్పుడు ద్రోహం చేయలేదని పార్టీలో క్రమశిక్షణ కలిగిన నాయకుడిగా ఎదిగానని తెలిపారు. పార్టీ హై కమాండ్ మేరకు నియోజకవర్గంగా తెలుగుదేశం పార్టీ అభివృద్ధికి కృషి చేస్తానని, గత ఎన్నికలలో కూడా సాధారణ ఎన్నికలలో తెలుగుదేశం పార్టీ గెలుపుకు కృషి చేశానని తెలియజేశారు. ఇప్పుడు ఎప్పుడు పార్టీ అభివృద్ధి కోసమే కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ పార్టీ అభివృద్ధికి అభివృద్ధి గెలుపుకు నా వంతు కృషి చేస్తానని సమావేశంలో తెలిపారు. పెద్దరాజు వీరయ్య మెమోరియల్ చారిటబుల్ ట్రస్ట్ ద్వారా నియోజకవర్గ వ్యాప్తంగా పర్యటించి సేవా కార్యక్రమాలు కొనసాగిస్తూ తెలుగుదేశం పార్టీని బలోపేతం చేస్తానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు అగ్రహారం లక్ష్మీనారాయణ , వారదప్ప , చెన్నప్ప , శంకర అశోక్ , భాస్కర్ , మేకల రాజు తదితరులు పాల్గొన్నారు.

మరోసారి మోసపోకండి

మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి

విశాలాంధ్ర - అగళి : ఒకసారి అవకాశం ఇవ్వండంటూ అధికారం లోకి వచ్చిన జగన్ ప్రభుత్వం రాష్ట్రాన్ని అన్ని విధాలుగా భ్రష్టుపట్టించారాని తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆరోపించారు. మన రాష్ట్రానికి ఇదేం ఖర్మ కార్యక్రమం లో భాగంగా గురువారం మండలపరిధిలోని మధుడి గ్రామంలో మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ శ్రీనివాస్ మూర్తి స్థానిక టీడీపీ నాయకులతో కలిసి ఇంటింటికి వెళ్లి వైసీపీ ప్రభుత్వం పై ఉన్న ప్రజా వ్యతిరేక విధానాలు ప్రజలకువివరిస్తూ ప్రజా సమస్యలను అడిగి తెలుసుకుంటూ వైసీపీ ప్రభుత్వం పై వ్యతిరేక ను తెలియజేయాలని ప్రజలకు చైతన్యం కల్గించారు. అదేవిధంగా ఇల్లు కట్టదానికి ఇసుక లేదు, నిత్యావసర వస్తువుల ధరలువిపరీతంగా పెరిగిపోయింది తెలిపారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ ఉమేష్, కన్వీనర్ కుమారస్వామి,మాజీ మునిసిపల్ చైర్మన్ తలమర్ల సుబ్బారాయుడు క్లస్టర్ ఇంచార్జ్ శివకుమార్, మాజీ ఎంపీపీ నరసింహప్ప, మాజీ సింగిల్ విండో ప్రెసిడెంట్ శ్రీనివాస్, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షుడు తిప్పేస్వామి నారాయణప్ప,రంగనాథ్, నాయకులు మధుడి భీమరాజు, సోమన్న, వీరేశ్, తెదేపా కార్యకర్తలు పాల్గొన్నారు.

ప్రజా సేవే ఎమ్మెల్యే బాలకృష్ణ ధ్యేయం

విశాలాంధ్ర-చిలమత్తూరు: ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించడంలో ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణ ధ్యేయంగా భావిస్తూ తన సొంత నిధులతో ఎన్టీఆర్ ఆరోగ్య సంజీవిని సేవలో భాగంగా చిలమత్తూరు పట్టణంలోని బస్టాండ్ ఆవరణంలో గురు వారం ఉచిత వైద్య శిబిరం ఏర్పాటు చేయడం జరిగింది, గ్రామీణ ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందించి వారి జీవన విధానంలో మెరుగులు దిద్దాలనేటువంటి సంకల్పంతో ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ వ్యాప్తంగా ఎమ్మెల్యే బాలకృష్ణ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నట్లు కన్వీనర్ రంగా రెడ్డి తెలియజేశారు. ఇప్పటికే నందమూరి బాలకృష్ణ లక్షలాది రూపాయలు వెచ్చించి కరోనా సమయంలో కూడా నిరుపేదలకు ఉచితంగా మందులను అందించి ఆదుకోవడంతో ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు అదే తరహాలో ఆరోగ్యమస్తు శుభమస్తు అనే నినాదంతో హిందూపురం నియోజకవర్గం మండలంలోని గ్రామాల్లో ఉచిత వైద్య సేవలు అందించేందుకు నందమూరి బాలకృష్ణ గారు శ్రీకారం చుట్టారు. ఇందులో ప్రతి రోగికి గుండె సంబంధించిన వ్యాధులతో పాటు మిగిలిన వ్యాధులకు సంబంధించిన రక్త పరీక్షలు మరియు ఉచితంగా మందులు అందించనున్నారు చిలమత్తూరు మండలంలో మొదలైన ఈ కార్యక్రమం ప్రతి పంచాయతీ గ్రామాల్లోకి నేరుగా వెళ్లి సేవలు అందిస్తారన్నారు, ఉచిత వైద్య శిబిరంలో మందులను సుమారు 100 మంది కి పైగా రోగులకు వైద్య సేవలు అందించడం జరిగినది., నియోజకవర్గ కోఆర్డినేటర్ విశ్వనాథరెడ్డి, మండల ఐ టి డి పి కోఆర్డినేటర్ నాగరాజు, తెలుగు యువత మండల అధ్యక్షుడు మల్లికార్జున, నాగేంద్ర, మైనార్టీ నాయకుడు రఫిక్, కలీముల్లా, ముస్తఫా, మాజీ ఎంపీటీసీ శివ, ఐ టి డి పి చాంద్ బాషా, ఎన్.బి.కె ఫ్యాన్స్ రామంజి, మిఠాయి నారాయణప్ప, బీసీ నాయకుడు గంగాధర, శంకరప్ప, వైస్ కన్వీనర్ రామప్ప, గంగప్ప, కరెంట్ పాపన్న.ఎన్.బి.కె మూర్తి. రహమతుల్లా,, మాజీ డీలర్లు, కార్యకర్తలు, ప్రజలు.తదితరులు పాల్గొన్నారు

టీడీపీ కార్యకర్త మృతికి నివాళి

విశాలాంధ్ర తలుపుల: మేజర్ పంచాయితీ ఉబ్బర వాండ్లపల్లి నందు ఆకస్మిక మరణం చెందిన సీనియర్ టీడీపీ కార్యకర్త రామిరెడ్డి మృతదేహానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించిన టీడీపీ మండల కన్వీనర్ ముబారక్,కో కన్వీనర్ రాజా రెడ్డి, రఘునాధరెడ్డి,పార్థసారథి, రామాంజులు,విశ్వనాథ్,నరేష్, షాకిర్ ఈ కార్యక్రమంలో తలుపుల తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యులు పాల్గొనడం జరిగింది.

శ్రీ చైతన్య స్కూల్ బస్సులను వెంటనే సీజ్ చేయాలి

విశాలాంధ్ర-కదిరి: శ్రీ చైతన్య స్కూల్ బస్సులను వెంటనే సీజ్ చేయాలని ఆర్టిఓ హరి ప్రసాద్ కు ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు బాబ్జన్ వినతి పత్రాన్ని సమర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ పట్టణంలోని శ్రీ చైతన్య విద్యాసంస్థల యాజమాన్యం బస్సులో విద్యార్థులను సిట్టింగ్ పర్మిషన్ కన్నా ఎక్కువ మంది విద్యార్థులను ఎక్కించి నడుపుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ నాయకులు మహేష్, రాజు, యశ్వంత్, విజయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

మట్టి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

విశాలాంధ్ర నల్లచెరువు రూరల్: నల్లచెరువు మండల పరిధిలోని ఇందుకూరుపల్లి నుండి తూపల్లి గ్రామం వరకు ఉపాధి హామిలో భాగంగా 9 లక్షల 50 రూపాయలతో నిర్మింపతలపెట్టిన మట్టి రోడ్డును మండల ఎంపిపి రమణారెడ్డి గురువారం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి నారాయణ స్వామి,ఎంపిడిఓ శకుంతల,సర్పంచ్ రమణ, జిల్లా కార్యదర్శి లక్ష్మీపతి యాదవ్,తూపల్లి రమణ,ఏపీఓ మంజుల,టెక్నికల్ అసిస్టెంట్లు జమీర్,అబ్బాస్ మరియు ఫీల్డ్ అసిస్టెంట్లు,ఉపాధి కూలీలు పాల్గొన్నారు.

విద్యతోనే సమాజ అభివృద్ధి

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: విద్య ద్వారానే సమాజ అభివృద్ధి చెందుతుందని నెహ్రూ యువ కేంద్ర డిడిఓ శ్రీనివాసులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం అనంతపురంలోని కురుగుంట కస్తూరిబా విద్యాలయంలో ఇంటర్మీడియట్ విద్యార్థులకు స్టడీ మెటీరియల్ పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ అనుత నెట్వర్క్ సౌజన్యంతో ఎస్ కె సి సేవాసమితి ఆధ్వర్యంలో జిల్లావ్యాప్తంగా సేవా కార్యక్రమాలు నిర్వహించుట, అభినందనీయమని తెలుపుతూ వారికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులకు తగిన ప్రోత్సాహం అందిస్తే, ఉన్నత స్థాయికి ఎదుగుతారని తెలిపారు పేదరికం చదువుకు ఎప్పుడు కూడా ఆటంకం కాకూడదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్కేసి సేవాసమితి వ్యవస్థాపకులు కమలనాథ్, కస్తూరిబా విద్యాలయం ఎస్ఓ నర్మదా తోట నాగరాజు తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

14 మంది కూలీలకు గాయాలు

విశాలాంధ్ర-బ్యూరో అనంతపురం:చెన్నేకొత్తపల్లి మండల కేంద్రం సమీపన గల బాట పోలేరమ్మ గుడి సమీపాన ఆటోను గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో ఆటోలో ప్రయాణిస్తున్న నాగేపల్లి అంజక్క అక్కడికక్కడే మృతి చెందగా మరో 14 మంది తీవ్ర గాయాల పాలయ్యారు వివరాల్లోకి వెళితే న్యామద్దల నుండి 14 మంది వ్యవసాయ కూలీలను ఆటోలో ఎక్కించుకుని ఒంటికొండలో వరి నాట్లు వేయడానికి గురువారం ఉదయం బయలుదేరారు అక్కడ వరి నాట్లు ముగిసిన వెంటనే ఆటోలో కూలీలు న్యామద్దల స్వగ్రామానికి బయలుదేరారు ఈ క్రమంలో బాట పోరలేదమ్మ సమీపానికి రాగానే ఆటోను వెనక నుండి గుర్తుతెలియని వాహనం వచ్చి ఢీ కొట్టి పారిపోయింది గాయపడ్డ చతగాత్రులను చెన్నేకొత్తపల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స నిమిత్తము తరలించారు మృతి చెందిన మహిళను పోస్టుమార్టం నిమిత్తం ధర్మవరం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు చెన్నె కొత్తపల్లి పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు

రాష్ట్రస్థాయి పోటీలకు విద్యార్థుల ఎంపిక

విశాలాంధ్ర-లేపాక్షి: మండలంలోని పులమతి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు రాష్ట్ర స్థాయి వాలీబాల్ పోటీలకు ఎంపికయ్యారని ప్రధానోపాధ్యాయుడు కృష్ణమోహన్ రెడ్డి, పిఈటి రామాంజినేయులు గురువారం తెలిపారు. పాఠశాలలో 9వ తరగతి చదువుతున్న మానస, శ్రీలతలు జిల్లా స్థాయి పోటీల్లో రాణించి విశాఖపట్నం జిల్లా ఎలిమంచిలిలో మూడు రోజులు పాటు జరిగే రాష్ట్ర స్థాయి సబ్ జూనియర్ వాలీబాల్ ఉమ్మడి అనంతపురం జిల్లా జట్టుకు ప్రాతినిధ్యం వహిస్తారని ఆయన పేర్కొన్నారు. రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైన విద్యార్థులను గ్రామ సర్పంచ్ అశ్వత్తనారాయణ, కమిటి చైర్మన్ మంజునాథ్ పాటు ఉపాధ్యాయులు అభినందించారు.

ఉచిత వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోండి

విశాలాంధ్ర ధర్మవరం టౌన్: పట్టణంలోని తొగటవీధిలోగల శ్రీ సీతారామ దేవాలయ ప్రాంగణమునందు ఈనెల 25వ తేదీన శ్రీ శాంత కళా చౌడేశ్వరి దేవాలయం ఆధ్వర్యంలో 83వ ఉచిత వైద్య చికిత్స శిబిరమును నిర్వహిస్తున్నట్లు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. అనంతరం వారు మాట్లాడుతూ 83వ ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించడం పట్ల సంతోషాన్ని వ్యక్తం చేశారు. ప్రతి శిబిరానికి దాదాపు 300 మంది రోగులు వచ్చి వైద్య చికిత్సలను చేయించుకుని, ఒక నెలకు సరిపడా మందులను కూడా పంపిణీ చేస్తున్నామని తెలిపారు. శిబిరా దాతలుగా కీర్తిశేషులు తల్లి పాలగిరి సుశీలమ్మ, భార్య నాగలక్ష్మిల జ్ఞాపకార్థం పి. నాగభూషణం వ్యవహరించడం జరిగిందన్నారు. శిబిరంలో వైద్యులుగా వివేకులాయప్ప, వెంకటేశ్వర్లు, సాయి స్వరూప్ ,జై దీపు నేత, మహేష్ సిన్హా లు వైద్య చికిత్సలను అందించడం జరుగుతుందన్నారు. కావున పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపార్ను

గెలుపే లక్ష్యంగా పని చేయాలి

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: రాబోయే ఎమ్మెల్సీ ఎన్నికలలో గెలుపే లక్ష్యంగా అందరూ పనిచేయాలని ఎమ్మెల్సీ అభ్యర్థులు కత్తి నరసింహారెడ్డి, పోతుల నాగరాజులు పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం స్థానిక ప్రెస్క్లబ్లో ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ప్రజా సంఘాల కమిటీ సమావేశాన్ని వారు నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా ఎమ్మెల్సీ అభ్యర్థులతో పాటు మాజీ ఎమ్మెల్సీ గేయానంద్ ఏఐఎస్ఎఫ్ మాజీ జాతీయ అధ్యక్షుడు, శ్రీ సత్య సాయి జిల్లా సిపిఐ జిల్లా కార్యదర్శి వేమయ్య యాదవ్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ వచ్చే ఎమ్మెల్సీ ఎన్నికల్లో అందరూ ఐక్యమత్యంతో, సమన్వయంతో పని చేసినప్పుడే విజయం లభిస్తుందని సిపిఐ, సిపిఎం పార్టీ కార్యకర్తలకు తెలిపారు. శాసన మండలిలో ప్రజల గొంతుకగా నిలుస్తూ, అనేక సమస్యలను చట్టసభల్లో వినిపిస్తానని తెలిపారు. నిస్వార్థ ప్రజా సేవగా తాను ఉంటానని వారు ఎమ్మెల్సీ ఎన్నికల్లో మాకు మొదటి ప్రాధాన్యత ఓటు వేసి వేయించి గెలిపించాలని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నియోజకవర్గ కార్యదర్శి మధు, సిఐటియు జిల్లా నాయకులు

ఇంతియాజ్ ఏపీ చేనేత కార్మిక సంఘం రాష్ట్ర అధ్యక్షులు ప్రధాన కార్యదర్శి పోలా రామాంజనేయులు-సిపిఎం, జింకా చలపతి-సిపిఐ, సిపిఎం పట్టణ కార్యదర్శి జంగాలపల్లి పెద్దన్న, ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి బయన్న, సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు అయూబ్ ఖాన్, జిల్లా సహాయ కార్యదర్శి జే వి రమణ, నాయకులు కుల్లాయప్ప, మహదేవ్ ,నామాల నాగార్జున, పోతులయ్య తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా జాతీయ గణిత దినోత్సవ వేడుకలు

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: పట్టణంలోని పలు కళాశాలలో పాఠశాలల్లో గురువారం జాతీయ గణిత దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ సందర్భంగా స్థానిక రేగాటిపల్లి రోడ్డు నందు గల శ్రీ వివేకానంద డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపాల్ రిజ్వాన్ భాషా కేక్ కట్ చేసి విద్యార్థులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. ముఖ్య అతిథిగా ఆంజనేయులు హాజరయ్యారు. అనంతరం ముఖ్య అతిథులు కరెస్పాండెంట్ రిజ్వాన్ భాషా గణిత దినోత్సవ వేడుకల ప్రాధాన్యతను వివరించారు. తదుపరి తృతీయ సంవత్సరం విద్యార్థులు రిజ్వాన్ భాష, వైస్ ప్రిన్సిపాల్ కజమైనుబి, ముఖ్యఅతిథి ఆంజనేయులను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఏవో కరీముల్లా అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ సత్య కృప మహిళా డిగ్రీ కళాశాలలో గణిత దినోత్సవ వేడుకలను ముఖ్య అతిథి ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ లక్ష్మీకాంతరెడ్డి పి ఎస్ ఆర్ బాలుర హెచ్ఎం రాంప్రసాదుల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించుకున్నారు. ఈ కార్యక్రమంలో కరెస్పాండెంట్ డోలా పెద్దిరెడ్డి ప్రిన్సిపాల్ మల్లికార్జున అధ్యాపకులు పాల్గొన్నారు. తదుపరి గణితంలో ప్రతిభ ఘనపరిచిన విద్యార్థులకు మెమొంటోలను అందజేశారు. ప్రభుత్వ కే హెచ్ డిగ్రీ కళాశాలలో జాతీయ గణిత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా వేడుకలను జరుపుకున్నారు. ఈ కార్యక్రమానికి ప్రిన్సిపాల్ ప్రభాకర్ రెడ్డి తోపాటు అనంతపురం ఎస్ ఎస్ బి ఎన్ కళాశాల కామర్స్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ విభాగ అధిపతి ఆరిఫ్ భాషలు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ జీవన్ కుమార్ తో పాటు అధ్యాపకులు పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీ సాయి డిగ్రీ కళాశాలలో గణిత దినోత్సవ వేడుకలు కళాశాల కరెస్పాండెంట్ చాంద్ బాషా, ముఖ్యఅతిథి బిఎస్ఆర్ స్కూల్ హెచ్ఎం రాంప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. గణితములో ప్రతిభ కనబరిచిన వారికి మెమెంటోలు అందజేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్లు డాక్టర్ సుబ్బారావు రంగనాథ్ పోలా ప్రభాకర్ ప్రిన్సిపాల్ ఫణికుమార్ తదితరులు పాల్గొన్నారు. పట్టణంలోని శ్రీనివాస డిగ్రీ కళాశాలలో గణిత దినోత్సవం వేడుకలు ప్రిన్సిపాల్ ముసుల్ రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా జరుపుకున్నారు. అనంతరం గణిత వేడుకల ప్రాధాన్యత గురించి విద్యార్థులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

హిందూపురం : స్థానిక ఎస్ డి జి ఎస్ కళాశాలలో గురువారం భారతీయ గణిత శాస్త్ర నిపుణుడు శ్రీనివాస రామానుజన్ 135 వ జయంతిని ఘనంగా నిర్వహించారు. అన్ని శాస్త్రాలకు మూలం గణిత శాస్త్రమని, శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం అభివృద్ధి లో ఈ శాస్త్రం కీలక పాత్ర పోషించిందని, అట్టి విశిష్టమైన శాస్త్రంలో అసాధ్యం అయిన ఎన్నో అంశాలను సుసాధ్యం చేసి, దేశానికి గర్వకారణం అయినారని, తద్వారా అంతర్జాతీయ ఖ్యాతి ని గడించారని, ఆయన జీవితాన్ని ఆదర్శంగా తీసుకొని నేటి తరం ఎదగాలని కలాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎ. నాగేంద్ర కుమార్ విద్యార్థులనుద్దేశించి మాట్లాడారు. ఈ కార్యక్రమం లో గణిత శాస్త్ర విభాగాధిపతి ప్రసాద్, అధ్యాపకులు రాము, గాయత్రి తోపాటు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

కరాటే పోటీలలో విద్యార్థిని ప్రతిభ

విశాలాంధ్ర - హిందూపురం : తెలంగాణ రాష్ట్రంలోని హైదరాబాద్ లో ఈనెల 18న ఆదివారం మొదటి సౌత్ ఇండియా కరాటే, కుంగ్ ఫు పోటీలలో, హిందూపురంలోని శ్రీ వాసవి విన్నర్స్ స్కూల్ నందు నాలుగవ తరగతి చదువుతున్న విద్యార్థిని తన్వి, శ్రీ కటాస్ ఈవెంట్లో జూనియర్ విభాగం నందు బంగారు పతకం సాధించింది. గెలుపొందిన విద్యార్థినిని గురువారం ప్రిన్సిపల్ రఘురాం, కరాటే మాస్టర్ రామచంద్ర ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు అభినందించారు

ప్రభుత్వ ఆసుపత్రిలో కంటి పరీక్షలు

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో యువర్ ఫౌండేషన్ సహకారంతో కంటి వెలుగు కార్యక్రమంలో భాగంగా వృద్ధులకు కంటి పరీక్షలను గురువారం నిర్వహించడం జరిగిందని యువర్ ఫౌండేషన్ అధ్యక్షులు వైకే శ్రీనివాసులు, కార్యదర్శి సుకుమార్ తెలిపారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కంటి వైద్యాధికారి ఉరుకుందప్ప 35 మంది వృద్ధులకు కంటి పరీక్షలను నిర్వహించి 18 మందిని కంటి ఆపరేషన్లకు ఎంపిక చేయడం జరిగిందన్నారు. కంటి ఆపరేషన్లను సంచారనేత్ర వైద్యశాల అనంతపురం నందు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో యువర్ ఫౌండేషన్ ప్రతినిధులు డాక్టర్ బి వి సుబ్బారావు, రమేష్ బాబు, శ్రీధర్, జయరామ్ తదితరులు పాల్గొన్నారు.

మోడల్ పేపర్లు చాలా ఉపయోగపడతాయి

విశాలాంధ్ర-ధర్మవరం టౌన్: మోడల్ టెస్ట్ పేపర్లు విద్యార్థులు కు ఎంతగానో ఉపయోగపడతాయని యుటిఎఫ్ జిల్లా అధ్యక్షులు సెట్టీపి జయ చంద్రారెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా గురువారం పట్టణంలోని స్థానిక ఎన్జీవో హోంలో పదవ తరగతి మోడల్ టెస్ట్ పేపర్స్, పుస్తక ఆవిష్కరణను జయ చంద్రారెడ్డి తోపాటు రిటైర్డ్ తెలుగు పండిట్ జయసింహ, రిటైర్డ్ టీచర్ అల్లా బకాష్ లు సంయుక్తంగా ఆవిష్కరించారు. అనంతరం వారు మాట్లాడుతూ ఈ మోడల్ టెస్ట్ పుస్తకాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో యుటిఎఫ్ నాయకులు రామకృష్ణ నాయక్, లక్ష్మయ్య, రాంప్రసాద్, హరికృష్ణ ,చంద్రశేఖర్, లక్ష్మీనారాయణ, రామాంజనేయులు, నాగేంద్ర ,గోపాల్ రెడ్డి, సురేష్, సాయి గణేష్ తదితరులు పాల్గొన్నారు

ఇదేమి ఖర్మ మన రాష్ట్రానికి

విశాలాంధ్ర-తలుపుల: తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు తలపెట్టిన ఇదేం ఖర్మ- మన రాష్ట్రానికి ప్రోగాం ను కదిరి మాజీ ఎమ్మెల్యే తెలుగు దేశం పార్టీ ఇన్చార్జి కందికుంట వెంకట ప్రసాద్ ఆదేశాల మేరకు తలుపుల మండలం బత్రేపల్లి గ్రామ పంచాయితీ లో బత్రెపల్లి , మూలపల్లి, మవిళ్ళ వారి పల్లి గ్రామాలలో తలుపుల మండల కన్వీనర్ ముబారక్ ఆధ్వర్యంలో మండల పరిశీలకులు అయినవంటి బండారు మనోహర్ నాయుడు,పల్లపు రామాంజనేయులు వడ్డే బాబు ఇదేం ఖర్మ ప్రోగ్రాం మన రాష్ట్రానికి కార్యక్రమాన్ని మూల పల్లి, మావిళ్ళ వారి పల్లి,బత్రేపల్లి, గ్రామాలలో ఇదేం ఖర్మ- మన రాష్ట్రానికి కార్యక్రమాన్నిఇంటింటికీ తిరిగి నిర్వహించడమైనది. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి లగిడి జయచంద్ర క్లస్టర్ ఇంఛార్జి నారాయణ రెడ్డిలిఎంపీటీసీ వెంకటేష్లియూనిట్ ఇంఛార్జి: కోమెర కిష్ట, రామాంజులు బూత్ కన్వీనర్ రమేష్, వెంకట నారాయణ, బీసీ సెల్ కార్యదర్శి నారాయణ,ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి భాస్కర్, మండల నాయకులు రాధ కృష్ణ,జైరాం రెడ్డి, రామ్మోహన్ రెడ్డి, శ్రీరామ్ రెడ్డి, చిన్నపరెడ్డి, పార్థసారథి,సూరి,రాజేష్,షాకీర్, నీలకంఠరెడ్డి, పొట్టన్న,చిన్న నరసింహులు,సిద్దేశ్ వలి, రామ్మోహన్,రాజు,నాగేంద్ర, చిన్న చౌడప్ప,హరి, వెంకటేష్, కదిరయ్య,పెద్ద రమణయ్య,చల్ల కేశవ,ఐటీడీపీ అశోక్, నరేష్ తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు



గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం

విశాలాంధ్ర-కొత్తచెరువు: గ్రామాల అభివృద్ధి ప్రభుత్వ ధ్యేయమని పుట్టపర్తి ఎమ్మెల్యే డి శ్రీధర్ రెడ్డి తెలిపారు మండల పరిధిలోనే గురువారం లోచర్ల పంచాయతీలోని గుంటిపల్లి గ్రామానికి మామిండ్లకుంట క్రాస్ నుండి గ్రామం వరకు 42 లక్షల రూపాయలతో రహదారి నిర్మించారు అలాగే మీర్జాపురం పంచాయతీలోని దేవరపల్లి కి వెళ్లే రహదారికి ఒక కోటి 50 లక్షల రూపాయలతో నిధులు మంజూరు కావడంతో ఈ రహదారి పనులు పూర్తి అయ్యాయి దీనితో ఈరోజు వాటిని ఆయన ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాలకు వెళ్లే రహదారుల అభివృద్ధి కోసం కృషి చేస్తానని సూచించారు గ్రామాల్లో సిసి రోడ్లకు నిధులు మంజూరు చేశామని వాటి పనులు త్వరగా పూర్తి చేయాలని ఆదేశించారు గ్రామాల్లో మౌలిక సదుపాయాలు ఏర్పాటుకు తన వంతు కృషి కృషి చేస్తానన్నారు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఇచ్చిన హామీలను ప్రజలకు నెరవేరుస్తున్నారు ప్రతి ఒక్క కుటుంబానికి లబ్ధి చేకూరుస్తున్నారు అన్నారు ఈ కార్యక్రమంలో మండల కన్వీనర్ జగన్మోహన్ రెడ్డి ఎంపీపీ గాయత్రి రెడ్డప్ప రెడ్డి జడ్పిటిసి గంగాదేవి శంకర్ సర్పంచులు గంగులమ్మ చెన్నారెడ్డి వైసీపీ నాయకులు వాల్మీకి శంకర్ శ్యాంసుందర్ రెడ్డి నాగభూషణ్ రమణారెడ్డి మన్నేరి ప్రసాదు రామాంజనేయులు గిరిబాబు నాగరాజు నారాయణస్వామి ఎంపీడీవో సిద్ధారెడ్డి డిప్యూటీ తాసిల్దార్ వెంకటరెడ్డి హౌసింగ్ ఏఈ రమణారెడ్డి పి ఆర్ డి ఈ శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు

ట్రాక్టర్ బోల్తా ఒకరు మృతి

ఇరువురికి తీవ్ర గాయాలు

విశాలాంధ్ర తలుపుల: మండల పరిధిలోని బత్రేపల్లి రేణిమానుమిట్ట సమీపము నందు ఈరోజు విద్యుత్ స్తంభాలు తమ స్వగ్రామానికి తీసుకెళుతుండగా ట్రాక్టర్ బోల్తాపడటంతో కార్తీక్ అనే యువకుడు అక్కడికక్కడే మృతి చెందారు .మరో ఇద్దరికి తీవ్ర గాయాలు కాగా అంబులెన్స్ ద్వారా కదిరి ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. వివరాలకు వెళ్తే కదిరి నుంచి తలుపుల మండల మీదుగా తమ స్వగ్రామానికి విద్యుత్ స్తంభాలు వేసుకొని ట్రాక్టర్ వెళుతుండగా మార్గమధ్యంలో ట్రాక్టర్ బోల్తా పడటంతో కార్తీక్ మృతి చెందడంతో బాబావలి, శేషాద్రికి తీవ్ర గాయాలు అయ్యాయి. మృతి చెందిన కార్తీక్ గత నాలుగు నెలల క్రితం పెళ్లి కావడంతో గ్రామంలో కన్నీరు మున్నీరుగా వినిపిస్తున్నారు. స్థానిక ఎస్సై మక్బూల్ బాషా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నాం

అన్నదానానికి అగ్రి చైర్మన్ రూ.25 వేలు విరాళం

విశాలాంధ్ర, గోరంట్ల: పట్టణంలోని శ్రీ కోదండరామ స్వామి ఆలయం ప్రాంగణంలో డిసెంబర్ 24వ తేదీన అయ్యప్ప స్వామి మండల పూజా కార్యక్రమం అన్నపూర్ణ ఆదినారాయణ స్వామి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్నారు, ఈ మండల పూజా కార్యక్రమం అన్నదానం కొరకు గోరంట్ల మండల అగ్రి అడ్వైజరీ కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి 25 వేల రూపాయలు విరాళం అన్నపూర్ణ ఆదినారాయణ స్వామికి అందజేశారు, అగ్రి అడ్వైజరి కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి మాట్లాడుతూ అన్నపూర్ణ ఆదినారాయణ స్వామి 41 రోజులుగా అయ్యప్ప స్వాములకు అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నారు, అందులో భాగంగా నేను కూడా అయ్యప్ప స్వామి మండల పూజా కార్యక్రమం అన్నదాన కార్యక్రమం నా వంతు సాయంగా 25 వేల రూపాయలు అందజేస్తున్నానని తెలిపారు, అన్నపూర్ణ ఆదినారాయణ స్వామి మాట్లాడుతూ అడిగిన వెంటనే అయ్యప్ప స్వామి అన్నదాన కార్యక్రమమునకు 25 వేల రూపాయలు ఆర్థిక సహాయం అందించిన అగ్రి అడ్వైజర్ కమిటీ చైర్మన్ పోతుల రామకృష్ణారెడ్డి కుటుంసభ్యులకు ఆ భగవంతుడు ఆయురారోగ్యాలు, అష్టైశ్వర్యాలు ప్రసాదించాలని అన్నపూర్ణ ఆదినారాయణ గురుస్వామి కోరారు.

కురబల అభివృద్ధికి కృషి

విశాలాంధ్ర-బుక్కపట్నం: కురబల అభివృద్ధి ఐక్యత కోసం పనిచేసి కురవలను అన్ని విధాలుగా అభివృద్ధి పరుస్తామని మండల కురుబ సంఘం నాయకులు తెలిపారు. గురువారం మండల కేంద్రంలో మండల కురవ సంఘం నూతన కమిటీని కురవ సంఘం నాయకుడు సామకోటి ఆదినారాయణ ఆధ్వర్యంలో ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అధ్యక్షులుగా శంకరప్ప , అధ్యక్షు డిగా సురేంద్ర , ఉపాధ్యక్షుడిగా విజయ రంగా , ప్రధాన కార్యదర్శిగా కుమార్ , నాగరాజు తో పాటు కార్యవర్గ సభ్యులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో కురవ సంఘం జిల్లా నాయకులు శివానంద , ఆదినారాయణ, సురేంద్ర ప్రసాద్ , సామకోటి ఈశ్వరయ్య , మల్లికార్జున , మంజునాథ్ , మారుతి , విజయ్ కుమార్ , కిష్టప్ప తదితరులు పాల్గొన్నారు.